telangana chowrastha.com
epaper.telanganachowrasta.com

తెలంగాణ చౌరస్తా
Voice Of Democracy

సంపుటి: 01 సంచిక:302

24 క్యారెట్లు 1,54,950.00 | కిలో వెండి 2,55,000.00 | CHOWRASTHA DIGITALS | 25.05.2026 సోమవారం, హైదరాబాద్

## ఉగ్రవాద గ్రూపుల్లో చేరేందుకు ప్రయత్నం

- యువకుడు అరెస్టు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ఉగ్రవాద సంస్థలను అనుసరిస్తున్న జయీద్‌ఖాన్
- నిందితుడు జయీద్‌ఖాన్ నుంచి నకిలీ తుపాకీ స్వాధీనం




2

# రైతులను మోసంచేస్తే కఠిన చర్యలు

- రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి
- లారీల కొరత ఉంటే ఇసుక సిమెంట్ లారీలను వాడండి
- ధాన్యం తడిచినా అధికారులు కొనాల్సిందే
- దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి తెలంగాణలోనే
- ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం
- 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం
- ప్రతిపక్షం నిరాధార ఆరోపణలను ఖండించాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఇన్ఛార్జి మంత్రులు, శాసన సభ్యులకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్లోని పౌరసరఫరాల భవనంలో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు. జిల్లాల నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ సహా కలెక్టర్ల్ స్థానికంగా కొనుగోలు చేసిన వివరాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు.సీఎస్ కృష్ణారావు సైతం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని దేశ చరిత్రలో ఎక్కువ ధాన్యం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతలకు మేలు చేస్తున్న ప్రభుత్వం విధానాలను అందరం కలిసి అవగహన కల్పించాలని చెప్పారు.

*-తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో*

## మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించట్లేదు


- ఇప్పటికే ఎన్నోసార్లు కేంద్రానికి లేఖలు రాశాం
- తెలంగాణ ప్రభుత్వం మక్కల కొనుగోళ్లకు 4 వేల కోట్లు కేటాయింపులు
- ఇప్పుడు మరో రూ.1800 కోట్లకు సీఎం ఆమోదం
- ఈ సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగింది
- రాష్ట్రవ్యాప్తంగా 354 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం
- ఇప్పటికే 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను సేకరించాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎన్నిసార్లు లేఖలు రాసినా...కేంద్ర మంత్రులకు విన్నవించినా మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4 వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 202526 సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సీజన్ లో మొక్కజొన్న సాగు 16.13 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లుగా నమోదవ్వడంతో మొత్తం ఉత్పత్తి 42.87 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందనీ, రైతులకు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం ఇప్పటికే రూ.4,172.94 కోట్ల గ్యారంటీ ఇవ్వగా, అదనంగా మరో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.1867.77 కోట్ల బ్యాంకు గ్యారంటీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివరించారు.

*-తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో*



2



2

## తిరుమలలో పోటెత్తిన భక్తులు

- సర్వదర్శనానికి 30 గంటల సమయం
- భక్తులతో నిండిన వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి షెడ్లు
- టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 30 గంటల సమయం
- భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన టీటీడీ అధికారులు

## బీజేపీతో చివరి వరకు పోరాడతాం

- మేము వెనుకడుగు వేయం
- బెంగాల్ లో ప్రజాతీర్పును తారుమారు చేశారు
- గెలిచే స్థానాలను ఓడే స్థానాలుగా, ఓడిపోయే స్థానాలను గెలిచే స్థానాలుగా మార్చారు
- జూన్ లో ఇండియా కూటమి సమావేశం
- బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ



2

## పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం

- ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు
- కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు
- నిబద్ధత,నిజాయితీతో పని చేస్తే గుర్తింపు
- పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పనిచేయాలి
- సుడా,జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**తెలంగాణ చౌరస్తా,స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మహమ్మద్

..మిగతా 2 లో

## పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరుగుతాయ్

- ఇప్పటికే మూడు సార్లు ధరలు పెరిగాయి
- అంతర్జాతీయ ముడిచమురు సంక్షోభం ఉంది
- గ్రీన్ ఎనర్జీ వైపు భారత్ వేగంగా అడుగులు వేయాలి
- బీపీసీఎల్ మాజీ డైరెక్టర్ రాజ్‌కుమార్ దూబే



2



2

## సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

శాలువా కప్పి రేవంత్ రెడ్డి అభినందనలు

## నీట్ పేపర్ లీక్‌పై మోడీ మౌనం వీడాలి

- లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో ఉంది
- పేపర్ లీకలకు ప్రభుత్వ ఉదాసీనతే కారణం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:** నీట్ యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణ

..మిగతా 2 లో

# రైతులను మోసంచేస్తే కఠిన చర్యలు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఇన్చార్జి మంత్రులు, శాసన సభ్యులకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్లోని పౌరసరఫరాల భవనంలో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు. జిల్లాల నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ సహా కలెక్టర్ల్ స్థానికంగా కొనుగోలు చేసిన వివరాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు.సీఎస్ కృష్ణారావు సైతం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని దేశ చరిత్రలో ఎక్కువ ధాన్యం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతలకు మేలు చేస్తున్న ప్రభుత్వం విధానాలను అందరం కలిసి అవగహన కల్పించాలని చెప్పారు.

ప్రతిపక్షం చేసే నిరాధార ఆరోపణలను ఖండించాలని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొని 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసామని వెల్లడించారు. మిగిలిన వాటిని వారంలోనే కొనుగోలు చేసేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం మొత్తం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కాదని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతు అనుకూల విధానల వలన పంట ఉత్పత్తి పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా ఎప్పుడూ జరగలేదని వెల్లడించారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ.42 వేల కోట్ల నుంచి రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లారీల కొరత ఉందని అధికారులు చెప్తున్నారని దీనికోసం ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులను సూచించామన్నారు.

రైసు మిల్లుల్లో తెలంగాణ ప్రజలు చాలా తక్కువగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో ఎక్కువగా బిహార్, బెంగాల్ రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బెంగాల్ కార్మికులు ఈసారి ఓట్ల కోసం వెళ్లి చాలా మంది తిరిగి రాలేదని చెప్పారు. కార్మికులు, లారీల కొరత వల్లే ధాన్యం తరలింపు ఆలస్యం అవుతోందని వెల్లడించారు. వర్షాల వల్ల ధాన్యం తడిచినా అధికారులు కొనాల్సిందేనని ఆదేశించారు. ఫీల్డ్‌లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయి, కొరత లేదన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దని ఆజ్ఞాపించారు.

# మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించట్లేదు

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**



ఎన్నిసార్లు లేఖలు రాసినా...కేంద్ర మంత్రులకు విన్నవించినా మక్కల కొనుగోళ్లపై కేంద్రం స్పందించడం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం ఇప్పటికే కేటాయించిన రూ.4 వేల కోట్లకు అదనంగా మరో రూ.1800 కోట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని ప్రకటించారు. ఆదివారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. యాసంగి 202526 సీజన్‌లో రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సీజన్ లో మొక్కజొన్న సాగు 16.13 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు. ఎకరాకు సగటు దిగుబడి 26.57 క్వింటాళ్లుగా నమోదవ్వడంతో మొత్తం ఉత్పత్తి 42.87 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందనీ, రైతులకు కనీస మద్దతు ధర అందేలా ప్రభుత్వం ఇప్పటికే రూ.4,172.94 కోట్ల గ్యారంటీ ఇవ్వగా, అదనంగా మరో 6.53 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.1867.77 కోట్ల బ్యాంకు గ్యారంటీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 354 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటికే 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను 2,33,000 మంది రైతుల నుంచి సేకరించామని చెప్పారు. రూ.1100 కోట్లతో జొన్న కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పొద్దుతిరుగుడు పంటను 25 శాతానికి మించి కొనుగోలు చేయాలనీ, జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్ల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పదేండ్లలో మొక్కొజొన్న కొనుగోళ్లకు ఖర్చు చేసిన మొత్తాన్ని తమ ప్రభుత్వం ఈ ఒక్క సీజన్లోనే ఖర్చు చేస్తున్నదని వివరించారు. జొన్న కొనుగోళ్లలో పదేండ్లలో దానికంటే ఇప్పటికే రెండింతలు ఖర్చు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో మొక్కజొన్న కొనుగోళ్ల కోసం మొత్తం రూ.5063 కోట్ల మేర మాత్రమే ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం మాత్రం రైతుల ప్రయోజనాల కోసం ఈ ఒక్క యాసంగి సీజన్‌లోనే దాదాపు రూ.6000 కోట్ల మేర వ్యయం చేస్తోందని స్పష్టం చేశారు.ప్రస్తుతం మార్కెట్లో జొన్న ధర క్వింటాకు సుమారు రూ.2000 మాత్రమే ఉండగా కేంద్రం నిర్ణయించిన ఎమ్ఎస్‌పీ రూ.3699గా ఉందని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.1100 కోట్లకు పైగా వ్యయంతో జొన్న కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 4.03 లక్షల ఎకరాల్లో జొన్న సాగు జరిగి 4.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా జొన్న కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో జొన్న కొనుగోళ్ల కోసం కేవలం రూ.374 కోట్లు ఖర్చుపెట్టిందని విమర్శించారు. పొద్దుతిరుగుడు పంట విషయంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 25 శాతం కొనుగోలు పరిమితి మాత్రమే అనుమతించిందనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆ పరిమితికి మించి కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించిందని వివరించారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు ఎమ్ఎస్‌పీ క్వింటాకు రూ.7721 ఉండగా మార్కెట్ ధర రూ.5376 మాత్రమే ఉండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్రానికి పంపిన ప్రతిపాదనలతో పాటు రాష్ట్ర పూల్ ద్వారా అదనంగా 10,175 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్‌లో ధరలు స్థిరీకరించడం, రైతు ఆదాయాన్ని రక్షించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.




# ఉగ్రవాద గ్రూపుల్లో చేరేందుకు ప్రయత్నం

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

ఉగ్రగ్రూపుల్లో చేరేందుకు ఉగ్రవాద సంస్థతో సంప్రదింపులు జరుపుతున్న ఓ వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన జయీద్‌ఖాన్ మేడ్చల్‌లోని ముబారక్ హోటల్‌లో పని చేస్తూ పాకిస్తాన్‌లోని ఐఎస్‌ఐతో సంబంధాలు పెట్టుకున్నట్లు గుర్తించారు. కొన్ని సంవత్సరాల క్రితం ఫైజల్ అనే స్నేహితుడి ద్వారా మేడ్చల్ వచ్చిన జయీద్‌ఖాన్ బొమ్మ తుపాకులతో ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తున్నాడు. వీడియోలు వైరల్ కావడంతో ఐఎస్ఐ సానుభూతి పరులు హబీబ్, రాణా హుస్సేన్‌లు అతన్ని సంప్రదించారు. వీరిద్దరికి ఐఎస్ఐ తీవ్రవాది షెహబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. జయిద్‌కు తుపాకులు పంపుతామనడంతో వారితో తరచూ సంప్రదింపులు జరిపినట్లు ఇంటలిజెన్స్ పోలీసులు గుర్తించారు. అనంతరం మేడ్చల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అరెస్ట్ చేసిన రెండు నకిలీ పిస్టల్స్ స్వాధీనం చేసుకున్నారు.



# పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం

▶▶ మొదటిపేజీ తరువాయి

ఖాదర్ బాబాల అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని గుర్తుచేశారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు.సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు,మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతి ఏటా మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్టు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని,ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మెన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మెన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మెన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతిుధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు

**తెలంగాణ చౌరస్తా,ఆంధ్రప్రదేశ్:**



శ్రీవారి దర్శనానికి భక్తులు తిరుమలకు పోటెత్తుతున్నారు. వేసవి సెలవులకు తోడు శని, ఆదివారాలు వీకెండ్ కావడంతో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. తిరుమలేశుని దర్శనానికి దాదాపుగా 30 గంటల సమయం పడుతుంది. నిన్న(శనివారం) 97,250 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ కూడా అదే సంఖ్యలో రద్దీ కొనసాగుతుంది. నారాయణగిరి షెడ్ల నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. బాటగంగమ్మ ఆలయం నుంచి ఆక్టోపస్ భవనం వరకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. ప్రధానంగా నిన్న 97వేలకు పైగా భక్తులు భక్తులు శ్రీవారిని దర్శించుకోవడంతో దాదాపు 3.76కోట్ల మేర హుండీ ఆదాయం సమకూరింది.

**సర్వదర్శనానికి 30 గంటల సమయం :** శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు టీటీడీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేంగమాంబ అన్నదాన సత్రంతో పాటు తిరుమలలో ఏడు ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభించింది. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు చేపడుతున్నారు. మరోవైపు తిరుమల శ్రీవారిని ఇవాళ పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ కుమార్ వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం పండితులు ఆయనకు అశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సామాన్యులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించడంలో టీటీడీ మరో సరికొత్త రికార్డు సృష్టించింది. సాధారణంగా శుక్రవారాల్లో స్వామివారికి పూజా కైంకర్యాల కారణంగా శ్రీవారి దర్శన సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, ఈ నెల 22(శుక్రవారం)వ తేదీన తొలిసారిగా 94,758 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజామున శ్రీవారి అభిషేక సేవ సమయంలోనూ సర్వదర్శనం క్యూలైన్‌ను అధికారులు యథావిధిగా కొనసాగించారు. దీంతో అదనంగా 5,850 మంది భక్తులు దర్శించుకోగలిగారు. మొత్తంగా ఆ రోజు (శుక్రవారం) సర్వదర్శనానికి ఏకంగా 17 గంటలకుపైగా సమయాన్ని కేటాయించారు.అంతేగాక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సాంకేతికత సాయంతో భక్తుల రద్దీని టీటీడీ సమర్థంగా పర్యవేక్షిస్తోంది. ఇలా నడక మార్గాలు, వాహనాల ద్వారా, కంపార్ట్‌మెంట్లలోకి ప్రవేశిస్తున్న వారి సంఖ్యను తిరుమల తిరుపతి దేవస్థానం నిరంతరం ఐసీసీసీతో అంచనా వేస్తోంది. ఈ నెలలో ఒక్కరోజులో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య ఏకంగా 90,000 దాటడం ఇది నాలుగోసారి.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు తిరుమలలో టీటీడీ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో భక్తులకు మెరుగైన సేవలను అందిస్తున్నారు. సమయపాలన, క్యూలైన్ మేనేజ్మెంట్ ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తూ శ్రీవారి దర్శనంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి, అన్నప్రసాదాలను అందజేస్తున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం వీఐపీ సిఫార్సు లేఖలపై ఇచ్చే దర్శనాలను టీటీడీ అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం నుంచి నిన్నటి(శనివారం) వరకు సుమారు 6 లక్షల మంది ఏడుకొండలస్వామిని దర్శించుకున్నారు. వేసవి రద్దీని ముందస్తుగా అంచనా వేసిన టీటీడీ అధికారులు తిరుపతి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తోపులాటలు, ట్రాఫిక్, క్రైమ్ లాంటి సమస్యలకు తావులేకుండా పోలీసు సిబ్బందిని నియమించారు. వీకెండ్ సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ పెరగనున్నందువల్ల టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల భద్రతతే ప్రధాన లక్ష్యంగా టీటీడీ విజిలెన్స్, పోలీస్ శాఖలతో పాటు మిగిలిన విభాగాలు నిరంతరం పనిచేస్తున్నాయి.

# నీట్ పేపర్ లీక్‌పై మోడీ మౌనం వీడాలి

▶▶ మొదటిపేజీ తరువాయి

మే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్ లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. నీట్ పేపర్ లీక్కు నిరసనగా ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది.నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్‌యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

# పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరుగుతాయ్

**తెలంగాణ చౌరస్తా, నేషనల్ బ్యూరో:**



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని,అది అనివార్యమని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్ రాజ్‌కుమార్ దూబె హెచ్చరించారు.ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఇంధన సంక్షోభం, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో భవిష్యత్తులో మరింత భారం తప్పకపోవచ్చని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. మొదట్లో అంతర్జాతీయ మార్కెట్లలో 20 నుంచి 50 శాతం వరకు పెరిగిన ఇంధన ధరలను తాత్కాలిక సమస్యగా భావించామని చెప్పారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఈ సంక్షోభం ఇంకా కొనసాగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఇంధన ధరల పెరుగుదలను ఎదుర్కొనేందుకు మూడు మార్గాలను దూబె సూచించారు. 'మొదటిది పెట్రోల్ బంకుల్లో ధరలు పెంచడం, రెండోది చమురు కంపెనీలే నష్టాలను భరించడం, మూడోది లోటు బడ్జెట్ ద్వారా ప్రభుత్వ నిధులు సమకూర్చడం' అని చెప్పారు.

ఇక, చమురు ధరల విషయానికొస్తే, ఇటీవలే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా పెరుగుతున్నాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెంచారు. అదే సమయంలో సీఎన్‌జీ(కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ధరలు కూడా కిలోకు రూ.1 మేర పెంచారు. ఢిల్లీలో పెట్రోల్ ధరను 87 పైసలు పెంచి, గతంలో ఉన్న రూ.91.58 నుంచి లీటర్కు రూ.92.49కి చేర్చారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి బలహీనపడటం, రిఫైనింగ్ ఖర్చులు అధికమవడం వల్ల దిగుమతి వ్యయం భారీగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు మే 15 వరకు ఇంధన ధరలపై దీర్ఘకాల విరామం కొనసాగినప్పటికీ, ఆ తర్వాత నుంచి వరుస పెంపులు జరుగుతున్నాయి. మే 15న పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా లీటర్‌కు రూ.3 చొప్పున పెంచిన చమురు సంస్థలు, మే 19న మరో 90 పైసలు పెంచాయి. తాజా పెంపుతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. రవాణా ఖర్చులు పెరగడం ద్వారా ద్రవ్యోల్బణ ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇక, పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న ఘర్షణల వల్ల ఇంధన మౌలిక వసతులు ధ్వంసమయ్యాయని, వాటి పునర్నిర్మాణానికి చాలా సమయం పట్టవచ్చని దూబె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి వద్ద రోజుకు 20 లక్షల బ్యారెల్లకు పైగా చమురు సరఫరా అంతరాయం ఏర్పడిందని తెలిపారు. అయితే, సరఫరా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ పలు దేశాల నుంచి చమురు దిగుమతులు పెంచుతోందని చెప్పారు. రష్యా, ఆఫ్రికా తదితర ప్రాంతాల నుంచి సరఫరా వనరులను విస్తరించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను అధిగమించవచ్చునని ఆయన భావించారు. అంతేకాదు, వాస్తవానికి పశ్చిమాసియా ఉద్రిక్తతల తర్వాత దేశంలో ఇంధన వినియోగం పెరిగిందని చెప్పారు. ఇక ఈ సంక్షోభం భారత్‌ను గ్రీన్ ఎనర్జీ వైపు మరింత వేగంగా నడిపిస్తోందని దూబె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలో 200 గిగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటైందని, దిగుమతి బిల్లులు పెరుగుతున్న నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంధన వినియోగంలో సహజ వాయువు వాటాను ప్రస్తుతం ఉన్న 78 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని, అలాగే కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రోత్సాహం వంటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాలను దూబె ప్రస్తావించారు. కంప్రెస్డ్ బయో గ్యాస్, ఎథనాల్ మిశ్రమ ఇంధనాలపై ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తోందన్నారు. 20 శాతం ఎథనాల్ మిశ్రమ విధానం చాలా దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమని దూబె ప్రశంసించారు. భవిష్యత్తులో హరిత ఇంధనం, సోలార్ ఎనర్జీ, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయాలే దేశానికి స్థిరమైన పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు.

# బీజేపీతో చివరి వరకు పోరాడతాం

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**



మోదీ సర్కార్తో ఎంతటి సుదీర్ఘ రాజకీయ పోరాటానికైనా ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని బంగాల్ మాజీ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇందుకోసం అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై చర్చించేందుకు ఇండియా కూటమి సభ్యులు జూన్ మొదటి వారంలో సమావేశం అయ్యే అవకాశం ఉందని ఆదివారం తెలిపారు. మేము పోరాడడానికి సిద్ధంగా ఉన్నాం. చివరి వరకు మేము వెనకడుగు వేయం" అని మమతా బెనర్జీ తన ఫేస్బుక్ లైవ్లో పేర్కొన్నారు. ఇదే వేదిక ద్వారా బీజేపీపై టీఎంసీ అధినేత్రి విమర్శలతో విరుచుకుపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దాదాపు 150 అసెంబ్లీ నియోకవర్గాల్లో తృణమూల్ కాంగ్రెస్కు వచ్చిన ప్రజాతీర్పును తారుమారు చేశారని ఆరోపించారు. "గెలిచే స్థానాలను ఓడే స్థానాలుగా, ఓడిపోయే స్థానాలను గెలిచే స్థానాలుగా మార్చేశారు. అలా జరగకపోయి ఉంటే టీఎంసీకి 2020 నుంచి 230 స్థానాలు వచ్చేవి" అని పేర్కొన్నారు. మమతా బెనర్జీ ఆరోపణలను సీనియ్ బీజేపీ నాయకురాలు కేయా ఘోష్ తోసిపుచ్చారు. మమత ఎన్నికల ఫలితాన్ని అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని, కుట్ర కథల ద్వారా తన ఓటమిని కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 2011, 2016, 2021 ఎన్నికల్లో తమ పార్టీ సాధించిన విజయాలను ఒప్పుకున్న టీఎంసీ అధినేత్రి, ఇప్పుడు అకస్మాత్తుగా ఎన్నికల పద్ధతిపై ఎందుకు ప్రశ్నలు అడుగుతున్నారని కేయా ఘోష్ విమర్శించారు. 'మమతా బెనర్జీ రాజ్యాంగాన్ని గౌరవించడంలేదని, ఆమె దృష్టిలో గెలవడం అంటే బూత్ లాక్కోవడం (జామింగ్), హింస, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం మాత్రమే' అని కేయా ఘోస్ అన్నారు. ఎస్ఐఆర్ తర్వాత ఓటరు జాబితా నుంచి అనేక మందిని తొలగించారని, ఎన్నికల ప్రక్రియలో అనేక అక్రమాలు జరిగాయని మమత బెనర్జీ మళ్లీ ఆరోపించారు."మొదట్లో ఎస్ఐఆర్ ద్వారా దాదాపు 60 లక్షల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. ఆ తర్వాత చాలా పేర్లను మళ్లీ చేర్చినప్పటికీ, వివిధ దశల్లో అక్రమాలు, తప్పులు జరిగాయని మాకు సమాచారం ఉంది. అందుకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్న నియోజక వర్గాల్లో టీఎంసీ న్యాయపరంగా కోర్టుకు వెళ్తుంది" అని మమత పేర్కొన్నారు. ప్రత్యర్థులపై బీజేపీ రాజకీయ ఒత్తిడిలకు, బెదిరింపులకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. అయితే 'బంగాల్లో టీఎంసీని బీజేపీ ఎంతగా ఇబ్బంది పెడితే, దిల్లీలో ఆ కాషాయ పార్టీకి అంతకంటే ఎక్కువ సమస్యలు వస్తాయ్' అని మమత హెచ్చరించారు. బంగాల్లో ప్రభుత్వం మారిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలను, క్షేత్రస్థాయి నాయకులను టార్గెట్ చేస్తున్నారని ఈ మాజీ సీఎం ఆరోపించారు. అయితే వీటన్నింటికీ తట్టుకొని తాము నిలబడుతున్నామని పేర్కొన్నారు. టీఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు ప్రభుత్వపరంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయని దీదీ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిధిని బీజేపీ తగ్గిస్తోందని విమర్శించారు. "కొంత మంది పార్టీ మారవచ్చు. కానీ ప్రజలు ఇప్పటికీ మాతోనే ఉన్నారు. మేము మళ్లీ పుంజుకుంటాం" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మమత బెనర్జీ విమర్శలను కేయా ఘోస్ తిప్పికొడుతూ, రాష్ట్రంలో మమతా బెనర్జీ రాజకీయ బలం తగ్గిపోయిందని అన్నారు. టీఎంసీలో పెరుగుతున్న అసంతృప్తి కారణంగా కార్యకర్తలు, ఎన్నికైన ప్రతినిధులు పార్టీకి క్రమంగా దూరమవుతున్నారని అన్నారు. అభిషేక్ బెనర్జీ చుట్టూ తిరిగే ఒక కార్పొరేట్ కంపెనీ లాగా టీఎంసీ మారిందని విమర్శించారు. ఫాల్తా ఫలితాలను గుర్తు చేస్తూ, డైమండ్ హార్బర్ లాంటి టీఎంసీకి బలమైన కోటల్లో కూడా రాజకీయ మార్పు కనిపిస్తోందని ఘోష్ పేర్కొన్నారు. భవానీపూర్లో బెనర్జీ ఓడిపోవడం, టీఎంసీ నాయకత్వానికి వ్యతిరేకంగా మారిన ప్రజల మూడ్ను, ఆ పార్టీని ప్రజలు పూర్తిగా తిరస్కరించడానికి సూచిస్తోందని అన్నారు.

# సీఎంతో తమిళనాడు మంత్రి భేటీ

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తమిళనాడు మంత్రి పి విశ్వనాథన్ భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సీఎం అభినందించారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాల గురించి సీఎంను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ తరుపున విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఇన్‌చార్జీ బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర నాయకులతో ఆయనకు సత్ససంబంధాలున్నాయి.




# పేరపల్లిలో ఘోరం



- ఈత వనానికి నిప్పు పెట్టిన దుండగులు
- అగ్నికి ఆహుతైన వందలాది ఈత చెట్లు
- ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ గీత కార్మికులు
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**కమాన్‌పూర్ తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో ఆదివారం ఘోర విపత్తు సంభవించింది. గ్రామంలోని ఈత వనానికి గుర్తుతెలియని అగంతకులు నిప్పు పెట్టడంతో వందలాది ఈత చెట్లు దారుణంగా అగ్నికి ఆహుతయ్యాయి. ఎండ తీవ్రతకు తోడు గాలులు బలంగా వీచడంతో మంటలు క్షణాల్లో వ్యాపించి, చూస్తుండగానే ఈత వనమంతా పూర్తిగా బూడిదైంది. ఈ ప్రమాదంపై స్థానిక గౌడ సంఘం నాయకులు, సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం కల్లు గీస్తూ, ఆ వచ్చిన అరకొర ఆదాయంతోనే కుటుంబాలను పోషించుకునే ఎంతోమంది గీత కార్మికులు ఈ రోజు ఈ ప్రమాదం వల్ల తమ జీవనోపాధిని పూర్తిగా కోల్పోయి రోడ్డున పడ్డారని కన్నీటిపర్యంతమయ్యారు. ఉద్దేశపూర్వకంగానే ఈత వనానికి నిప్పు పెట్టారని, గీత కార్మికుల పొట్టగొట్టిన సదరు దుండగులను వదిలిపెట్టకూడదని మండిపడ్డారు. ప్రభుత్వం, ఎక్సైజ్, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి ఘటనా స్థలాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ ఘాతుకానికి ఒడిగట్టిన దోషులను గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఉపాధి కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గౌడ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.



# పోడు భూములకు పట్టాలివ్వాలి..




- గిరిజనేతరుల బినామీ పట్టాలను నిలుపుదల చేయాలి
- ఆదివాసీల భూములు లాక్కుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో తెలంగాణ చౌరస్తా:**

అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారంగా పోడు సాగు చేసుకుంటున్న ఆదివాసీలందరికీ తక్షణమే పోడు పట్టాలు పంపిణీ చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆదివాసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాతల ముత్తాతల కాలం నుండి అడవిని నమ్ముకుని సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాల్సిన అటవీ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పట్టాలు ఇవ్వకపోగా, సాగులో ఉన్న ఆదివాసీల వద్ద నుండి భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమన్నారు. ఒకవేళ ఆదివాసీల పోడు భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గిరిజనేతరుల బినామీ పట్టాలను రద్దు చేయాలి ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులు పోడు సాగు చేయడం చట్టరీత్యా నిషిద్ధమని, అయినప్పటికీ వారి చేతుల్లో వందలాది ఎకరాల పోడు భూములు ఉన్నాయని కోటేశ్వర రావు ఆరోపించారు.గిరిజనేతరుల ఆధీనంలో ఉన్న పోడు భూములను అటవీ శాఖ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలి.ఆ భూములను భూమి లేని నిరుపేద ఆదివాసీలకు పంపిణీ చేయాలి.గిరిజనేతరులు బినామీ పేర్లతో చేయించుకుంటున్న పోడు పట్టాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటిని తక్షణమే నిలుపుదల చేయాలి.గిరిజనేతరుల బినామీ పట్టాలపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ఆదివాసీలందరినీ ఏకం చేసి అట్టి భూముల్లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జెండాలు పాతి, భూములను స్వాధీనం చేసుకుంటామని సనప కోటేశ్వర రావు హెచ్చరించారు.




# కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**మహబూబ్ నగర్ ,తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి అమలు చేయాలని ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండులో పి.డి.ఎస్.యు,పివైఎల్, టియుసిఐ సంఘాలు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వెంకటేష్,పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నరసింహ, పి.డి.ఎస్.యు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు మారుతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ చట్టాన్ని రూపొందించాలని,ఫీజులను విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు చేపట్టాలని,తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి సమానమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వైపుగా కృషి చేయాలని,విద్యను వ్యాపార వైపుగా మలుపుతున్న విద్యాసంస్థలపై ప్రభుత్వ నిఘా పెట్టి ఫీజుల నియంత్ర చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ,పివైఎల్,టియుసిఐ సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ వద్ద విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ఉద్యోగులు,సామాజిక ప్రజలందరినీ మద్దతు కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, టియుసిఐ జిల్లా నాయకులు బాలు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# లూప్ లైన్లతో షార్ట్ సర్క్యూట్ గుడిసె దగ్ధం



**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామం లో లూప్ లైన్లతో షార్ట్ సర్క్యూట్ జరిగి రైతులకు చెందిన పైపులు మోటార్లు కాలి పోయాయి.మంటలు వ్యాపించి వీరగోని మల్లమ్మ గుడిసె దగ్ధమైంది.గ్రామ సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ ఫైర్ ఇంజన్ సిబ్బందికి ఫోన్ చేసి మంటలు అదుపు చేయడంలో సహకారం అందించారు.లూప్ లైన్ విద్యుత్ తీగల వలనే షార్ట్ సర్క్యూట్ జరిగిందన్నారు. విద్యుత్ అధికారుల స్పందించి లూప్ లైన్లు సరిచేయాలని ఆయన కోరారు.

# ఎండ దెబ్బతో వ్యక్తి మృతి



- కుటుంబంలో విషాదం

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**

తొర్రూరు పట్టణంలో తీవ్ర ఎండలు,వడగాలుల కారణంగా మరో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన పైండ్ల నరసయ్య (43) ఎండ దెబ్బతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..నరసయ్య పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో బట్టలు ఇస్త్రీ చేస్తూ జీవనం సాగించేవారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండలో పని చేస్తుండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.అయితే మార్గమధ్యలోనే నరసయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారని,కుటుంబానికి ఆయనే ఆధారంగా ఉండటంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు వడగాలులతో తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. ఈ ఘటనతో తొర్రూరు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. అలాగే ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



# మునిసిపాల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేద్దాం

- మేకల సారంగపాణి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:**

గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడొచ్చిన బిజెపి దే గెలుపు అని సికింద్రాబాద్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు.ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గం బిజెపి జిల్లా ప్రజా అధికారులు రాష్ట్ర నాయకుల సమావేశం సీతాఫలమండిలో ఏర్పాటు చేశారు. గ్రేటర్ ఎన్నికలపై మరియు పార్టీ సంస్థ గత విషయాలు, పార్టీ అన్ని కమిటీల పనితీరుపై చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన పై అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మోడీ పాలన తెలంగాణలో రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ ను కైవాసం చేసుకుంటామని మేకల సారంగ పాణి ధీమా వ్యక్తం చేశారు.పార్టీని కిందిస్థాయి నుంచి బలోపేతం చేసి సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేస్తామని. కష్టపడే వారికి గుర్తింపు దక్కుతుందని గెలిచేవారికి టికెట్ వస్తుందని కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ తెలిపారని మేకల సారంగపాణి అన్నారు.కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ప్రజలను వంచించి గద్దెక్కిన నాయకులు ఇప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మర్చిపోయారని వీళ్లకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.పార్టీ లైన్లో పని చేసే వారికి తగిన బాధ్యతలు ఇస్తామని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే వారికి గుర్తింపునిస్తుందని మేకల సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు కందటి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి, ఆకారం రమేష్, జిల్లా కార్యదర్శులు శారదా మల్లేష్, మద్దెర్ల శ్యాంసుందర్, అజయ్ నాయుడు పాల్గొన్నారు.




# రైతులను ఆదుకోండి

- లేగ రామ్మోహన్ రెడ్డి

**తొర్రూరు-తెలంగాణ చౌరస్తా:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోళ్లు కాక పోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ రోజు బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ఆద్వర్యంలో అమ్మాపురం గ్రామంలో స్థానిక కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోళ్లు కాక అరిగోస పడుతుంటే వారి సమస్యను పరిష్కరించాల్సిన స్థానిక ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి రైతుల ఇబ్బందులు ఏమాత్రం పట్టించుకోకుండా విదేశాల్లో విడిది చేయడం సిగ్గు చేటు అని తెలిపారు. రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాలకు తెచ్చి నెల నుంచి నెల పదిహేను రోజులు అయినా కాంటాలు వేయడం లేదని , కాంటాలు వేస్తే వాటిని తరలించడానికి లారీలు ట్రాక్టర్ల ను అందుబాటులో లేవని,తీరా మిల్లులకు తరలిస్తే వారు తాలు తరుగు తేమ పేరుతో ఐదు నుంచి పది కేజీల వరకు తీసేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు.పాలకుర్తి నియోజకవర్గం మొత్తం రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతుంటే వారికి ధైర్యం,భరోసా కల్పించిల్సిన ఎమ్మెల్యే అందుబాటులోకి లేక పోవడం రైతుల పట్ల వారికున్న చిత్తశుద్ధి కి నిదర్శనమని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు' బీజేపీ రైతు గోస బీజేపి భరోసా 'యాత్ర చేపట్టి రైతులను ఓదార్చి వారికి భరోసా కల్పించడం జరుగుతుంది అని , ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు ఏటికి ఏడు పెంచుతూ ఆదుకుంటున్ననారు అని,వరికి 2460/కనీస మద్దతు ధర పెంచారని, మిగిలిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర పెంచి మోడీ గారు,రైతు పక్షపాతిగా పేరుగాంచాడని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యం, మక్కల కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు గంధం యాకమ్మ, పురాణపు బూబా మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు కడెం పాండు , కళ్యాణి సమ్మయ్య, కిన్నెర హన్మంతు, కిన్నెర ముత్తయ్య,సిరిపాటి ముకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్సీసీ శిబిరంలో సైఫాబాద్ క్యాడెట్ల ఉత్తమ ప్రదర్శన

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా:**

ఈ నెల 15 నుంచి 24 వరకు జరిగిన ఎన్సిసి వార్షిక శిక్షణ శిబిరంలో సైఫాబాద్ సైన్స్ కళాశాల ఎన్సీసీ క్యాడేట్లు అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ మంజుల శర్మ ప్రశంసలు అందుకున్నారు. ఈ శిబిరం రాంపల్లిలో జరగగా నగరానికి చెందిన సుమారు 600 మంది ఎన్సిసి క్యాడేట్లు పాల్గొని వివిధ విభాగాల్లో శిక్షణ పొందారు. ఫైరింగ్, డ్రిల్, మ్యాప్ రీడింగ్, మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వానికి సంబంధించిన అనేక అంశాల్లో విద్యార్థులను శిక్షణ అందించారు. మూడో తెలంగాణ బెటాలియన్ సంబంధించిన ఈ శిబిరంలో డ్రగ్స్ కు సంబంధించిన అవగాహనతోపాటు డ్రగ్స్ వ్యతిరేక సైనికులుగా తయారయ్యేలా క్యాడేట్లను తీర్చిదిద్దారు. ఈ శిబిరంలో సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఫైరింగ్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పలు పోటీల్లో విజేతలుగా నిలిచి అధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఈ శిబిరానికి లెఫ్టినెంట్ కల్నల్ మంజూరు శర్మ కమాండింగ్ ఆఫీసర్ గా వ్యవహరించగా, లెఫ్టినెంట్ డాక్టర్ పల్లాటి నరేష్ సంధానకర్తగా వ్యవహరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. కరుణాసాగర్ విద్యార్థులను అభినందించారు.




# ఎర్రగుంట రైస్ మిల్లులో గుట్టు రట్టు

- అధికారులరా ఎర్రగుంట వైపు జరా చూడండి!
- అధికారులు నిమ్మకు నీరెత్తినా.. 'మురళి' మద్యం దందా ఆగదా?
- ఇంటెలిజెన్స్ నిఘా శూన్యం..
- స్థానిక అధికారుల మౌనం..
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సిండికేట్ మాఫియా!





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , తెలంగాణ చౌరస్తా:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామం వేదికగా సాగుతున్న అక్రమ మద్యం సిండికేట్ దందా రోజురోజుకూ శృతిమించుతోంది. 'మురళి' అనే వ్యక్తి కనుసన్నల్లో రైస్ మిల్లు అడ్డాగా సాగుతున్న ఈ నయా మాఫియాపై స్థానిక అధికారులు కళ్ళున్నా కపట నిద్ర నటిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలను తుంగలో తొక్కుతూ పల్లెపల్లెకూ మద్యం పంపిణీ చేస్తున్నా.. నిఘా వర్గాలు (ఇంటెలిజెన్స్) సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

**అధికారుల మౌనం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!**

గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను నిర్మూలించాల్సిన ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎర్రగుంట వైపు రావడానికే భయపడుతున్నారా? లేక మురళి సిండికేట్ ఇస్తున్న 'మామూళ్ల' మత్తులో జోగుతున్నారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. నిత్యం వందలాది లీటర్ల మద్యం రైస్ మిల్లు నుంచి పల్లెల్లోకి సరఫరా అవుతుంటే అధికారులు కనీసం తనిఖీలు కూడా చేయకపోవడం చూస్తుంటే, స్థానిక యంత్రాంగం ఈ మాఫియాకు పూర్తిగా మోకరిల్లిందా అనే సందేహాలు వస్తున్నాయి. అధికారుల ఈ ఉదాసీనత స్థానిక ప్రజల ప్రాణాలతో, కుటుంబాల ఆర్థిక స్థితిగతులతో చెలగాటమాడటమేనని మహిళా సంఘాలు మండిపడుతున్నాయి.

**నిఘా నేత్రం ఏమైంది? ఇంటెలిజెన్స్ నిర్లక్ష్యంపై ప్రశ్నలు!**

జిల్లాలో చిన్న చిన్న సంఘటనలపైనా నివేదికలు ఇచ్చే ఇంటెలిజెన్స్ నిఘా విభాగం విభాగానికి, ఎర్రగుంటలో ఇంతపెద్ద ఎత్తున సాగుతున్న సిండికేట్ సామ్రాజ్యం ఎందుకు కనిపించడం లేదు? ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ఇక్కడి వాస్తవాలను చేరవేయడంలో ఇంటెలిజెన్స్ ఎందుకు విఫలమైంది? మురళి నెరిపిన చాణక్య దౌత్యానికి నిఘా నేత్రాలు కూడా మూతపడ్డాయా? అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.

**గ్రామాల్లో చిచ్చు పెడుతున్న 'బెల్ట్' భాగోతం..**

మురళి నేతృత్వంలో సాగుతున్న ఈ అక్రమ మద్యం సరఫరా వల్ల అన్నపరెడ్డిపల్లి మండలంలోని పల్లెలు మద్యం మత్తులో ఊగుతున్నాయి. యువత పెడదోవ పడుతోంది. పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు రేపుతోంది. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నా, స్థానిక పోలీస్ యంత్రాంగం మురళి దందాను అడ్డుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున రాజకీయ, అధికార పక్షాల హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**జిల్లా కలెక్టర్, ఎస్పీ యాక్షన్ లోకి దిగాలి!**

స్థానిక అధికారులు మురళితో చేతులు కలిపిన వేళ.. ఇక జిల్లా ఉన్నతాధికారులే ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎర్రగుంటలో అసలు ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నేరుగా ప్రత్యేక బృందాలతో (టాస్క్‌ఫోర్స్) దాడులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు. రైస్ మిల్లు కేంద్రంగా సాగుతున్న ఈ సిండికేట్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేసి, మురళితో పాటు అతనికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ చౌరస్తా ప్రతినిధి నీ కోరిన గ్రామస్తులు.

# ఓయూలో కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:-**

శనివారం రాత్రి ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి జన్మదిన వేడుకలను ఎన్ ఎస్ యుఐ, ఓయూ నాయకులు ప్రవీణ్ (సిద్ధు) అద్వర్యంలో గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్, బుషన్, సంజయ్,ఓయూ విద్యార్థి నాయకులు సాయికిరణ్ ,శ్రవణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.





# నిరాశ్రయులకు అన్నదానం



**తెలంగాణ చౌరస్తా, హైదరాబాద్:**

రాష్ట్రరాజధాని హైదరాబాద్ నగరంలో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 301వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాలలో వేసవిలో ఇబ్బంది పడుతూ రోడ్ల పక్కన ఫుట్ పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి వారికి ఆహారాన్ని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సేవాసభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200405 సంవత్సరంలో పదవ తరగతి చదువుకొని 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ సమ్మేళనంలో పాఠశాలతో తమకున్న మధుర అనుభూతులను ఒక్కొక్కరుగా నెమరు వేసుకున్నారు.ఒకరికొకరు మంచి చెడు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అప్పటి హెచ్ఎం లింగయ్య,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రామచంద్రం, మల్లయ్య,పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడు అదృశ్యం

**హైదరాబాద్, తెలంగాణ చౌరస్తా:**

మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అబ్దుల్ సైఫ్ (25), తండ్రి అబ్దుల్ షఫీ, ఈ నెల 23052026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో మోయిన్‌బాగ్‌లోని సెయింట్ వారిస్ హైస్కూల్ సమీపంలోని తన నివాసం నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. యువకుడు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు అతని భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు సంతోష్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అబ్దుల్ సైఫ్ ఎక్కడైనా కనిపించినా లేదా అతని గురించి ఏదైనా సమాచారం తెలిసినా వెంటనే సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8712661296 "ఒక ఫోన్ కాల్... ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని అందించవచ్చు". ప్రజలు మానవతా దృక్పథంతో స్పందించి యువకుడి ఆచూకీ గుర్తించడంలో సహకరించాలని కుటుంబ సభ్యులు, పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నరకానికి కేరాఫ్ అడ్రస్ బస్టాండ్

- ఎమ్మెల్యే మినీ డిపో' మాట దేవుడెరుగు
- కనీసం ఫ్యాన్లయినా తిరిగేలా చూడండి
- ఫ్యాన్లు తిరగవు.. కుర్చీలు నిలబడవు.
- తాగడానికి చుక్క నీరు లేదు
- అశ్వారావుపేటపై ఎందుకీ సవతి తల్లి ప్రేమ..?






**అశ్వారావుపేట తెలంగాణ చౌరస్తా:**

భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట: అన్ని సౌకర్యాలూ ఉన్నాయ్.. కానీ ఏ ఒక్కటీ పని చేయదు! చూడ్డానికేమో భారీ కాంప్లెక్స్.. తీరా లోపలికి వెళ్తే ప్రయాణికులకు నరకదర్శనం! ఇదీ మన అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుత దుస్థితి. 'సౌకర్యాలు కాగితాలకే పరిమితం.. హామీలు ఊరడింపులకే పరిమితం' అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది ఈ కాంప్లెక్స్. తెలంగాణలోనే అత్యంత అధ్వాన్నమైన బస్టాండ్ ఏదైనా ఉందంటే.. దానికి నిస్సందేహంగా మొదటి బహుమతి మన అశ్వారావుపేట బస్టాండ్ కే ఇవ్వొచ్చు అంటూ ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే 'మినీ డిపో' హామీ ఎటు పాయే..**

ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఇక్కడికి వచ్చినప్పుడు.. అశ్వారావుపేట బస్టాండ్‌ను 'మినీ డిపో'గా మారుస్తామని, రూపురేఖలు మారుస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ విని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అప్పట్లో మురిసిపోయారు. కానీ, ఇప్పుడు ఆ 'మినీ డిపో' మాట దేవుడెరుగు.. కనీసం ఉన్న బస్టాండ్‌లో ఫ్యాన్లు కూడా తిరిగే దిక్కులేకుండా పోయింది. "పెద్ద పెద్ద హామీలు ఇచ్చే ప్రజాప్రతినిధులు.. ఒక్కసారి ఈ మండుటెండల్లో బస్టాండ్ లోపలికి వచ్చి కూర్చుంటే ప్రయాణికుల కష్టాలు ఏంటో తెలుస్తాయి" అని స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎమ్మెల్యే . ఒక్కసారి అటు చూడండి అంటూ నిలదీస్తున్నారు.

**నిప్పుల కొలిమిలో ప్రయాణికులు.. పట్టించుకోని సత్తుపల్లి డిపో యాజమాన్యం!**

ప్రస్తుతం భానుడి భగభగలకు ఉష్ణోగ్రతలు 45 నుండి 50 డిగ్రీలు దాటుతున్నాయి. నిప్పుల కొలిమిలా మారుతున్న ఈ ఎండల్లో కాస్త నీడ కోసం, బస్సు కోసం బస్టాండ్‌కు వస్తే ప్రయాణికులకు ఊపిరాడటం లేదు. తలపై ఫ్యాన్లు ఉన్నాయి కానీ.. అవి ఎప్పుడు తిరిగాయో ఆ దేవుడికే తెలియాలి. కనీసం గాలి రాక, ఉక్కపోతతో ప్రయాణికులు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఊపిరి పీల్చుకోలేక విలవిల్లాడిపోతున్నారు. సరే, కాసేపు కూర్చుందాం అంటే.. అక్కడ ఉన్న కుర్చీలు కూర్చుంటే చాలు ఊగులాడుతూ ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఏ క్షణంలో ఏ కుర్చీ విరిగి కిందపడతామో తెలియక ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై సత్తుపల్లి డిపో యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది.

**వాన వస్తే 'జలపాతమే'.. తాగడానికి చుక్క నీరు లేదు!**

ఎండ కాలంలో గాలి లేక చచ్చే పరిస్థితి ఉంటే.. కాస్త గట్టిగా వానొస్తే చాలు ఈ బస్టాండ్ కాంప్లెక్స్ అంతా చెరువును తలపిస్తుంది. పైకప్పుల నుండి కురిసే నీటితో ప్రయాణికులు తడిసి ముద్దవ్వాల్సిందే. ఇంత పెద్ద బస్టాండ్‌లో దాహం వేస్తే కనీసం తాగడానికి చుక్క మంచి నీరు కూడా దొరకని పరిస్థితి ఉందంటే.. ఇక్కడి నిర్వహణ ఎంత అస్తవ్యస్తంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రయాణికులు డబ్బులు పెట్టి వాటర్ బాటిళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది. కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల సౌకర్యాలపై లేకపోవడం గమనార్హం.

డిపో మేనేజర్ గారూ.. ఎన్నాళ్ళీ నిద్రమత్తు? రూట్లలో కొత్త కొత్త బస్సులు వేయడంపై చూపే శ్రద్ధను.. ఆ బస్సుల కోసం వచ్చే ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంపై *సత్తుపల్లి డిపో మేనేజర్ ఎందుకు పెట్టడం లేదని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. కొత్త బస్సుల రిబ్బన్ కటింగులకు, ప్రచారాలకు ఇచ్చే ప్రాధాన్యత.. బస్టాండ్ లోపల ఫ్యాన్ ఉందా లేదా? కుర్చీలు సరిగ్గా ఉన్నాయా లేదా? అని చూడటంలో ఎందుకు లోపించింది? ఏ అధికారి కూడా ఈ కాంప్లెక్స్ అస్తవ్యస్తతను కన్నెత్తి చూడకపోవడం సత్తుపల్లి డిపో యాజమాన్య నిర్లక్ష్యానికి పరాకాష్ట.

**స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం.. అధికారుల అనాసక్తత!**

బస్టాండ్ కాంప్లెక్స్ ఇంత అధ్వాన్నంగా మారుతున్నా.. అక్కడే ఉండే ఆర్టీసీ స్థానిక సిబ్బంది గానీ, సత్తుపల్లి డిపో అధికారులు గానీ కనీసం పట్టించుకోకపోవడం దారుణం. ఫ్యాన్లు తిరగడం లేదన్నా, నీళ్లు లేవన్నా 'మాకేం సంబంధం లేదు.. అంతా పై అధికారులు చూసుకుంటారు' అంటూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , సత్తుపల్లి డిపో మేనేజర్ మరియు ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, అశ్వారావుపేట బస్ స్టాండ్ లను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. తక్షణమే ఫ్యాన్లు బాగు చేయించి, కొత్త కుర్చీలు వేయించి, తాగునీటి సౌకర్యం కల్పించాలని.. లేదంటే సత్తుపల్లి డిపో ముట్టడితో పాటు ప్రయాణికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని స్థానిక ప్రజలు, ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.